నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
బుధవారం | 10 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

కేసీఆర్ ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

- ఉగాది పంచాంగ శ్రవణంలో పలువురి శుభాకాంక్షలు

నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని ఎరవెల్లి గ్రామ శివారులో శాసనసభపక్ష నేత కేసీఆర్ ను ఆయన వ్యవసాయ క్షేత్రంలో గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపా రు. అనంతరం నిర్వహించిన పంచాంగ శ్రవణంలో నాయకులు పాల్గొన్నారు. కేసీఆర్ ను కలిసిన వారిలో గజ్వేల్ ఆత్మాకమిటి మాజీ చైర్మన్ వోడేం కిష్టారెడ్డి,కంటు వెంకటేశ్,కాస జన్దారన్ ఉన్నారు.



'తెలంగాణ హక్కులను కాపాడుకుందాం'

నవతెలంగాణ- గజ్వేల్



తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడుకోవాలంటే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాల్ ఒకటో వార్డు కౌన్సిలర్ బొగ్గుల చందు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత తెలంగాణ ప్రజల హక్కులను కాల రాస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ అస్తిత్వం కాపాడుకోవాలని కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించి ఢిల్లీలో తెలంగాణ గొంతును వినిపిద్దామన్నారు. బీ జే పీ, కాంగ్రెస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సి పల్ అన్ని రంగాల్లో అభివద్ధి చెందిందని మిగిలిన అభివద్ధి పనులు కొత్త ప్రభుత్వం చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో కెసిఆర్ గజ్వేల్ మున్సిపాలి కు అనేక విధులు కేటాయించాలని వారి ద్వారా సిసి రోడ్లు పూర్తి చేయాలన్నారు.

పేదల గోడు వినేదెవరు?

- గూడు కల్పించేది ఎవరు?
- అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు వినతి పత్రాలు
- ప్రజావాణిలో సైతం గూడు కోసం వినతి

నవతెలంగాణ-గజ్వేల్



పేదల గోడు వినేది ఎవరు? గోస తెల్లార్చేది ఎవరు?. ఏ పార్టీ నాయకులైన సమావేశాలు సభలు పెడితే అక్కడికి వెళ్తున్నారు. చెప్పుకుంటున్నారు. తమ గోడు నిన్న మొన్నటిది కాదని ఏండ్ల తరబడి అద్దె కుంటున్న కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.. గజ్వేల్ పట్టణంలో అద్దెలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశమంటుతున్నాయని వాపోతున్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆవేదన చెందుతున్నారు. ఇటీవల గజ్వేల్ పట్టణంలో 4 కిలోమీటర్లు కాలినడకన బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి వెంకట్రాంరెడ్డి కార్యకర్తల సమావేశానికి వస్తున్నట్టు తెలుసుకున్న లబ్దిదారులు అక్కడికి చేరుకొని నిరసన తెలిపారు. ఇదే సమావేశానికి వచ్చిన మాజీమంత్రి హరీశ్‌రావు ఎదుట లబ్దిదారులు నిరసన వ్యక్తం చేశారు. అధికారం మారుతున్నా తమ బతుకులు మారడం లేదని ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రజావాణిలో కూడా చాలాసార్లు వినపత్రాలు అందించారు.

పేదలను గుర్తించి డబుల్ బెడ్రూంలు ఇండ్లు ఇస్తామని ఏడాది నర దాటినా ఇప్పటివరకు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దక్కలేదు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఓపిక రోజుకు నశించిపోతుంది. తమ ప్రభుత్వం అధికారం లో లేదని మాజీ మంత్రి హరీష్ రావు లబ్దిదారులకు చెప్పే ప్రయత్నం చేశారు. గజ్వేల్ ఎమ్మెల్యే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ప్రజల కు ముఖం కూడా చూపించడం లేదని లబ్దిదారులు ఆవేదన చెందారు. మా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని అగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ కు పార్టీ నాయకులకు చెప్పుకోవాలని మాజీ మంత్రి హరీశ్‌రావు సూచించారు. డబుల్ బెడ్‌రూమ్‌ల కోసం ఇటీవల లబ్దిదారులు రోడ్డు ఎక్కారు. రెండు గంటల పాటు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సుమారు 1000 మంది లబ్దిదారులు రోడ్డుపై బైటాయించారు. పిల్లాపాపలతో ఎర్రటి ఎండలో రాస్తారోకో నిర్వహించారు. ఏడేండ్లుగా ఇండ్లకోసం ఎదురుచూస్తున్నామని ఇక మాకు ఓపిక నశించిందని లబ్దిదారులు వాగ్వివాదానికి దిగారు.

ఎన్నికలు ముగిసిన మూడు నెలలు దాటుతున్న కూడా ఇప్పటివరకు ఇల్లు ఇవ్వలేకపోయారు. లబ్దిదారులకు ఇల్లు కేటాయించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు, అధికార పార్టీ నాయకులకు ఇటీవల కలిసి వినతి పత్రాలు ఇచ్చినా ఫలితం లేకపోతుంది. లబ్దిదారులు మాత్రం ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు చుట్టూ తిరుగుతున్నారు. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి పేదలకు ఇండ్లు పెంచాలని స్థానికులు కోరుతున్నారు.



కేసీఆర్‌కు లింగాపూర్ మాజీ సర్పంచ్ ఉగాది శుభాకాంక్షలు

నవతెలంగాణ-తొగుట

మాజీ సీఎం కేసీఆర్ కు ఉగాది శుభాకాంక్షలు తెలిపామని మాజీ సర్పంచ్ బిక్కనూరి రజిత శ్రీశైలం యాదవ్ తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. తెలుగు ప్రజల పండుగ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌ను పామ్‌హౌస్ కలిశామన్నారు. ఉగాది పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశామని చెప్పారు. ఇందులో మాజీ మంత్రి హరీశ్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తది తరులు ఉన్నారు.

సస్పెన్షలో ఇద్దరు బెజ్జంకి టీఏలు

నవతెలంగాణ-బెజ్జంకి

ఎన్నికల ప్రవర్తన నయమావళిని ఉల్లంఘిస్తూ ఓ రాజకీయ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న 106 మంది ఉద్యోగులపై వేటు వేస్తూ జిల్లా పరిపాలనాధికారి మిక్కిలినేని మనుచౌదరి ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. వేటు పడిన 106 మంది ఉద్యోగుల్లో బెజ్జంకి మండలానికి చెందిన ఇద్దరు టీఏలు జహంగీర్,శ్రీనివాస్ ఉన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామి రెడ్డి ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించి జిల్లాలోని సెర్ప్,ఈజీఎస్ ఉద్యోగులతో సమావేశమయ్యారనే ఫిర్యాదు మేరకు ఉద్యోగులపై వేటు పడింది.

లార్డ్ ఆశ్రమంలో అన్నదానం

నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్ ఇందిరమ్మ కాలనీ వారి ఆధ్వర్యంలో సంతోష్ తులసీల పెండ్లి రోజు సందర్భంగా లార్డ్ ఆశ్రమములో అన్నదానము చేసినట్లు వాసవి క్లబ్ అధ్యక్షుడు బేజుగం కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు సభ్యులు ఆంజనేయులు, లక్ష్మినా రాయణ, మల్లేశం, కోత్తూ రి బాల రాజు, కూర శివ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ దేవాలయంలో ఉగాది ఉత్సవాలు

నవతెలంగాణ-గజ్వేల్

గ్రామీణ ప్రాంతంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్ మండలం బూరుగుపల్లి గ్రామంలో ఉగాది ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని గ్రామాల్లో దేవాలయాలు అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు.



ఘనంగా ఉగాది నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-మర్కుక్

శోభకృతనామ సంవత్సరానికి వీడ్కోలు తెలుపుతూ శ్రీ క్రోధినామ సంవత్సరానికి స్వాగతం తెలుపుతూ, మంగళవారం షడ్రుచులతో పచ్చడిని తయారుచేసి వారి, వారి ఇష్ట దైవాలకు నైవేద్యాంగా సమర్పించి,మొక్కులు చెల్లించు కున్నారు.అనంతరం గ్రామాలలో పంచాంగ శ్రవణం చేశారు.



రంజాన్ సందర్భంగా పండ్లు పంపిణీ

నవతెలంగాణ-సిద్దిపేట

రంజాన్ పురస్కరించుకొని ముస్లింలకు పండ్లు పంపిణి చేసినట్లు టీపీసీసీ సెక్రెటరీ గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం సిద్దిపేటలోని ఆయన నివాసంలో పండ్ల పంపిణీ అనంతరం రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్‌రెడ్డి, హుస్సేన్, అమీర్ సల్మాన్, షకీల్, తదితరులు పాల్గొన్నారు.



మాంకాలమ్మ గుడి అధ్యక్షులుగా పరకాల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామ మాంకాలమ్మ గుడి(రెడ్డి సంఘం) నూతన అధ్యక్షులుగా పరకాల భూపాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం రెడ్డి సంఘం ఎన్నికలు సిద్దన్నపేట గ్రామంలో జరిగాయి.అదే విధంగా ఉపాధ్యక్షులుగా వంగర మల్లారెడ్డి, పాలకవర్గం సభ్యులుగా గంపల శ్రీనివాస్ రెడ్డి, పరకాల భాస్కర్ రెడ్డి, గజ్జల తిరుపతిరెడ్డి, పరకాల తిరుపతిరెడ్డి, పులగుర్ల కనకా రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘసభ్యులు, మాజీ అధ్యక్షులు, మాజీ పాలకవర్గ సభ్యులు హాజరైనారు.



కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఉగాది వేడుకలు

నవతెలంగాణ-సిద్ధిపేట

ఉగాది సందర్భంగా పట్టణం లోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో పంచాంగ శ్రావణ కార్యక్రమం నిర్వహించారు. వేద పండితులు పంచాంగ శ్రవణం వినిపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముందం లక్ష్మీ, అత్తు, జీవన్ రెడ్డి, మార్క సతీష్, గోపి కష్ణ, సాకి ఆనంద్, బుచ్చిరెడ్డి, రియాజ్, నాయిని నర్సింహారెడ్డి, కలిమోద్దీన్, మహమ్మద్ సలీం, రాజ్ బహదూర్, వాహబ్, పుల్లూరు కనకయ్య, కరుణాకర్, మహిపల్ రెడ్డి, ఆత్మ రాములు, అంజయ్య, ప్రతాప్, పవన్, రజ్వీర్, మున్నా, అరవింద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఘనంగా ఉగాది పండుగ

నవతెలంగాణ-మద్దూరు

ఉగాది పండుగ పురస్కరించుకొని. మద్దూరు,దూల్మిట్ట, మండలంలోని అన్ని గ్రామాలలో ఆలయాలలో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మారం గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ ఊట్ల రవీందర్ రెడ్డి,ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో అర్చకులు పానుగంటి తిరుపతయ్య తో పంచాంగ పఠనం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

మంత్రిని కలిసిన త్రిబుల్ ఆర్ భూ బాధితులు



నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్ నియోజకవర్గం నుండి త్రిబుల్ ఆర్ రోడ్డు వెళ్లడంతో తమకు బతుకు దెరువు లేదని త్రిబుల్ ఆర్ రోడ్డులో భూమి కోల్పోయే బాధితులు రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రాంరెడ్డిని మంగళవారం హైదరాబాదులో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే డిసిసి జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అధ్వర్యంలో కలిసి తమ గోడను వెళ్ళబుచ్చారు. ఈ సందర్భంగా వారు గజ్వేల్ నియోజకవర్గంలో అభివృద్ధి పేరిట గతంలో కొండపోచమ్మ రిజర్వాయర్ ప్రధాన కాలువకు, సొరంగం , పిల్ల కాలువల పేరిట వేల ఎకరాల భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల నుండి లాక్కున్నదన్నారు.ఆ రైతుల పోలాల నుండి మళ్ళీ రీజినల్ రింగు రోడ్డు పేరుతో లాక్కుంటే తమకు చావే శరణ్యమని మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి రైతులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎలక్షన్ కోడ్ తర్వాత తానే స్వయంగా వచ్చి అలైన్మెంట్ లో మార్పు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల మాజీ ఎంపీటీసీ అడ్వకెట్ భాస్కర్ రాంరెడ్డి, శివారెడ్డి, ఎంబరి వెంకట్ యాదవ్, వెంకటేష్ ,ప్రభాకర్ రెడ్డి, ఎల్లారెడ్డి, చాట్లపల్లి నర్సింలు, బాల్ నర్సయ్య ,లక్ష్మయ్య తదితరులున్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

- మిషన్ భగీరధ నల్లాలకు మోటార్లు..
- నల్లా నీరు లేక గ్రామస్తుల ఆవేదన
- ట్రాన్స్‌ఫార్మర్ బంద్ చేసేందుకు

ప్రయత్నించి వ్యక్తి మృతి

నవతెలంగాణ-తొగుట



విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ బి.లింగం తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చింత నరసింహులు (42) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రతీ రోజు ఉదయం మిషన్ భగీరథ నీరు అందరికీ వస్తుండేవి. ప్రతి రోజు కొందరు ఆ సమయంలో నల్లాలకు మోటార్లు పెట్టడం వల్ల గ్రామంలో నల్లా నీళ్ల రావడం లేదని నర్సింలు భావించాడు. ట్రాన్స్ఫార్మర్ బందు చేస్తేనే బోరు మోటర్లు బందై వారికి నీళ్ళు వస్తాయనీ గ్రామంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్ళాడు. ట్రాన్స్ఫార్మర్ జంపర్ మార్చుతుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతు ని భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఉగాది పండుగలో ఎడ్లబండ్ల జాతర



నవతెలంగాణ-గజ్వేల్

ఉగాది పండుగ సందర్భంగా మంగళవారం గజ్వేల్ పట్టణంలో ఎడ్లబండ్ల జాతరను స్థానిక ప్రజలు నిర్వహించారు. పట్టణంలో పలు దేవాలయాల చుట్టూ ఎడ్ల పనులను రైతులు, ప్రజలు ఎడ్లబండ్లను సుందరీకరణ గా తయార చేసి ప్రదక్షణ చేశారు. స్థానిక ప్రజలు దేవాలయాలకు భారీగా తరలివచ్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించుకు న్నారు. గజ్వేల్ పట్టణంలో మాంకాలమ్మ, ఎల్లమ్మ, పోచమ్మ, నల్ల పోచమ్మ కోట మైసమ్మ, వెంకటేశ్వర దేవాలయాల చుట ట్టా భక్తులు చేరి మొక్కులు చెల్లించుకున్నారు. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, స్థానిక కౌన్సిలర్ సభ్యులు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్ అందజేత

నవతెలంగాణ-సిద్ధిపేటఅర్బన్



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంపవర్ హర్ సీఎ ఎస్ ఆర్ యాక్టివిటీస్, రూరల్ పబ్లిసిటీ లో భాగంగా ఎన్ సాన్పల్లి టి ఎస్ రెసిడెన్షియల్ మహిళల స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందించినట్లు రీజినల్ హెడ్ వికాస్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట లో చదువుతున్న మహిళా విద్యార్థుల కోసం స్పోర్ట్స్ టీ షర్ట్స్, పెన్స్, షటిల్ బాట్స్, చెస్ బోర్డ్స్, క్యారమ్ బోర్డ్స, వాలీ బాల్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ హెడ్ వై వి రాఘవ,సంజయ్, చీఫ్ మేనేజర్స్ ప్రదీప్, గోపి,బ్యాంకు సిబ్బంది, ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో ఉగాది ఉత్సవం

- భారీగా తరలివచ్చిన గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-మర్కుక్



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ను గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామ శివారు గల తన వ్యవసాయ క్షేతంలో ఉన్న కేసీఆర్ ను రెండు నియోజకవర్గాల నాయకులు కలిశారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి వివిధ మండలాల నుండి వ్యవసాయ క్షేతానికి తరలివచ్చారు. ఉదయమే మాజీ మంత్రి హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకరరెడ్డి, ఎఫ్ డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి తదితరులు మాజీ సీఎం కేసీఆర్ వ్యవసాయ క్షేతానికి చేరుకుని ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. మధ్యాహ్నం రెండు నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, నేతలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. వేల సంఖ్యలో తరలిరావడంతో వ్యవసాయ క్షేత్రం నేతలతో కిక్కిరిసిపోయింది. కేసీఆర్‌ను కలిసేందుకు పోటీ పడ్డారు. సాయంత్రం ఎనిమిది గంటల వరకు నేతలతో వ్యవసాయ క్షేత్రం కిటకిటలాడింది. వ్యవసాయ క్షేతంలో భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధులు, నాయకులు తరలిరావడం వల్ల భవనం నుండి కేసీఆర్ దర్వాజ వద్దకు వచ్చి అందరికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. మీ ఆశీర్వాదము ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అందరికి అందుబాటులో ఉంటానని ఎవరు నరాజ్ కావద్దని చెప్పారు. మాజీ మంత్రి హరీశ్‌రావు నాయకులంతా ఓపికగా ఉండాలని సూచించారు.



కాంగ్రెస్ పార్టీ మత రాజకీయాలు చేయదు

నవతెలంగాణ-సిద్దిపేట



కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా మత రాజకీయాలు చేయదని, అలాంటి దానిని కూడా ప్రోత్సహించదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. మంగళవారం సిద్ధిపేటలో ఆయన్ మాట్లాడుతూ రంజాన్ వేడుకలను ఈద్గా మైదానం లో ఎప్పటిలాగే నిర్వహించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి తంజీంతో ఎలాంటి సంబంధం లేదన్నారు. కొందరు తంజీం నాయకులు కావాలని కాంగ్రెస్ పార్టీపై బద్నాం చేయడానికి పనిచేస్తున్నారని అన్నారు. తంజీం పై కోర్టు ఇచ్చిన తీర్పు దానిని మేము స్వాగతిస్తామన్నారు. కొందరు తంజీం నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి పెత్తనం కోసం కొట్లాడుకోవడం సిగ్గుచేటుగా ఉందన్నారు. వారి స్వార్థం కోసం పనిచేస్తున్నారని, అలాంటి వారిని తంజీమ్ నుంచి శాశ్వతంగా దూరంగా ఉంచాలని అన్నారు. గత 40 సంవత్సరాల నుండి ఈద్గాలో నమాజ్ చదివిస్తున్న పెద్దలనే కొనసాగించాలని, సెలక్షన్ కి ఎలక్షన్ కి ఏదైనా గొడవలు ఉంటే పండుగ తర్వాత పరిష్కరించుకోవాలని సూచించారు. పండుగ నమాజ్ వాతావరణాన్ని వివాదాల్లోకి గురి చేసేవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్, ఎన్ ఎస్ యు ఐ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రశాద్ తదితరులు పాల్గొన్నారు.

దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలి

- మల్లన్న ఆలయంలో ఘనంగా ఉగాది వేడుకలు
- ఆలయంలో పంచాంగ శ్రవణం పఠించిన అర్చకులు

నవ తెలంగాణ -కొమురవెల్లి



దేశం రాష్ట్రం సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలని మల్లన్న ఆలయ అర్చకులు ఆకాంక్షించారు. ఉగాది పర్వదినం సందర్భంగా మంగళవారం కొమురవెల్లి మల్లన్న ఆలయంలో మల్లికార్జున స్వామికి ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, పండితుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. వారి మాటల్లో ఈ ఏడాది శుభాలకు ఆది అని సామరస్యమే భారతీయమని చాంద్రమానాన్ని అనుసరించి నూతన సంవత్సరం ప్రారంభమవుతుందని దీని పేరు క్రోధి అని వర్ణించారు. ఈ సంవత్సరం మల్లన్న స్వామి కి రూ.2 ఆదాయం, రూ.14 వ్యయం ఉందని తెలిపారు. మల్లన్న స్వామి పేరున ఉన్న వ్యయ మంతా క్షేత్ర అభివృద్ధి కోసమే ఖర్చు చేయబడుతుందని భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ధర్మకర్తలు, ఒగ్గు పూజారులు, ఆలయ అర్చకులు, ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆనందోత్సాహలతో ఉగాది

నవతెలంగాణ-బెజ్జంకి



తెలుగు నూతన సంవత్సరాది పండుగ వేడుకలను ఆలయాల్లో ప్రత్యేక పూజలు,పిండి వంటకాలు,ఉగాది ప్రత్యేక పచ్చడితో మండలంలోని ప్రజలు అనందోత్సహలతో మంగళవారం జరుపుకున్నారు. మండలంలోని అయా గ్రామాల్లో శ్రీ కోధినామ సంవత్సర పంచాగ శ్రవణాలను నిర్వహించారు. మండల కేంద్రంలోని బాలికల ప్రభుతోన్నత పాఠశాల అవరణలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు మధుసూదన చారి పంచాగ శ్రావణం నిర్వహించారు.

ఘనంగా నరేంద్ర మహారాజ్ పాదుక దర్శనం



నవతెలంగాణ-కంగ్టి

మండల కేంద్రమైన కంగ్టిలో శ్రీ నరేంద్ర మహారాజ్ పాదుకా దర్శన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ తదితర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. గ్రామంలోని గణేష్ మందిరం నుంచి ప్రారంభమైన ఊరేగింపు ఉత్సవం ఆద్యంతం భవ్యంగా కొనసాగింది. భక్తులు భక్తి గేయాలు, భజనలతో స్థానిక బసవ ప్రదీప్ ఫంక్షన్ హాల్ వరకు ఊరేగింపు కొనసాగించారు. ఫంక్షన్‌హాల్‌లో స్వామీ వారి పాదాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చందర్ రెడ్డి ప్రవచన కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఒక్కరూ గురు మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. వేలాదిగా భక్తులు తరలిరావడంతో స్వామి వారి పాదాల దర్శనం రాత్రి వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అశోక్ సంగడే, దేవిదాస్, బస్వరాజు కోరే, వెంకట్ సాగర్, తుకారాం పాల్గొన్నారు.

నవతెలంగాణ సంగారెడ్డి

2

బుధవారం | 10 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

ఘనంగా ఉగాది పండుగ



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం భారతీనగర్ డివిజన్‌లో మరియు తెల్లాపూర్ మున్సి పాలిటీ పరిధిలోని గ్రామాల్లో మంగళవారం క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను ఘనంగా జరిపారు. రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో మందముల గ్రామంలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయ పంతులు బాలకృష్ణ పంచాంగ శ్రవణం చదివారు. భారతి నగర్ డివిజన్లోని పలు కాలనీల్లో జరిగిన ఉగాది వేడుకల్లో కార్పొరేటర్ సింధు పాల్గొన్నారు. తెల్లాపూర్ మున్సిపాల్టీలోని గ్రామాల్లో జరిగిన ఉగాది ఉత్సవాల్లో చైర్మెన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మెన్ రాములు గౌడ్ పాల్గొని పంచాంగ శ్రవణ వీక్షణ మరియు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



శ్రీరామనవమి ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-పటాన్‌చెరు

శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని.. పటాన్‌చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఏప్రిల్ 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు వివిధ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.ఆలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. అనంతరం వేద పండితుల సమక్షంలో లగ్న పత్రికను రూపొందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, గూడెం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.



ప్రకాష్ మృతి పట్ల సీపీఐ(ఎం), కేవీపీఎస్ సంతాపం

నవతెలంగాణ-జహీరాబాద్, సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలోని మొగుడంపల్లి మండలం గుడిపల్లి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యుడు, మొగుడంపల్లి శాఖ కార్యదర్శి ఎం.ప్రకాష్ మృతిపట్ల సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అతిమెల మాణిక్, పి.అశోక్‌లు వేర్వేరుగా సంతాపం ప్రకటించారు. జయరాజు నేరుగా మృతుని ఇంటికెళ్లి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేవీపీఎస్ సంగారెడ్డి మాజీ ఉపాధ్యక్షులుగా రాష్ట్ర కమిటీ సభ్యులుగా, డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి ఆయన అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం సంఘానికి తీరనిలోటు అన్నారు. ప్రకాశం కుటుంబానికి సీపీఐ(ఎం), కేవీపీఎస తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేష్,మణిక్, జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు, జహీరాబాద్ ఏరియా కార్యదర్శి రాంచందర్, నాయకులు డాక్టర్ శివ బాబు, మహిపాల్, యాదగిరి, చంద్రన్న, సంగన్న, ముజాహిద్, నరేష్, శ్రీనివాస్, మహేష్, కౌడి నర్సింలు తదితరులు, పార్టీ ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు



అంబేద్కర్ జయంతి కరపత్రం విడుదల

నవతెలంగాణ-సంగారెడ్డి

ఏప్రిల్ 14న డాక్టర్ బి.ర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించే ర్యాలీని జయప్రదం చేయాలని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మెన్ పి.రామారావు ఆధ్వర్యంలో మంగళవారం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా పి.రామారావు మాట్లాడుతూ.. భారత దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగాన్ని అమలు చేయడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. రాజ్యాంగ రక్షణకు ఉద్యమించాలన్నారు. మహా ర్యాలీ ఏప్రిల్ 14న పీఎస్ఆర్ గార్డెన్ నుంచి సాయంత్రం 5 గంటల కు ప్రారంభమై అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ మహా ర్యాలీకి, అంబేద్కర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంతయ్య, ఉత్సవా కమిటీ నాయకులు రమణి అనిల్, పంబాల దుర్గ ప్రసాద్, బైండ్ల అశోక్, గంగేరి శ్రీహరి, నంద కిషోర్, కామగాళ్ల నాగరాజు, బంగారు కృష్ణ, మోహన్ రావు, వినోద్ కుమార్, పోత్ రాజ్ పవన్, కొత్తపల్లి అనిల్, మేకల అరున్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

నవతెలంగాణ-కొండాపూర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు అలియాబాద్ గ్రామంలో భూమిపూజ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు మోహన్ రాజ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ అడుగు జాడల్లో నడిచి, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేద్కర్ ఆశయాలను, ఆలోచన విధానాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. అంబేద్కర్ విగ్రహం కాదు అది జాతికి సందేశమన్నారు. స్వపక్షం అవమానపరిచినా గొప్పవ్యక్తిగా అంబేద్కర్ ఎదిగారన్నారని గుర్తు చేశారు. అంబేద్కర్ సామాన్య కుటుంబంలో పుట్టి విద్యపై దృష్టిపెట్టి, గొప్ప వ్యక్తిగా ఎదిగారన్నారు.ప్రభుత్వ పథకాలు పేదలకు అందాలనే ఉద్దేశంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆలోచనలతో, ఆశయాల కోసం పనిచేయాలన్నారు. అనేక కులాలు, జాతులు విచ్ఛిన్నం కాకుండా కలసి ఉన్నాయంటే, అది బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే కారణమన్నారు. ఐక్యంగా ఉండే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు.

పరిశ్రమల్లో బలైపోతున్న కార్మికులు

- సేఫ్టీని విస్మరిస్తున్న పరిశ్రమలు
- అమలు కానీ కార్మిక చట్టాలు
- పర్యవేక్షణ మరిచిన అధికార యంత్రాంగం
- వెరసి తరచూ ప్రమాదాలు..



(ఫైల్)

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

కార్మికుల రక్షణ ఏర్పాట్లలో పరిశ్రమ యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తుండడంతో తరచూ ప్రమాదాలు సంభవించి.. ఎంతోమంది కార్మికులు మృతి చెందుతున్నా రు. మరెంతో మంది తీవ్ర గాయాలతో చావునోట్లో నుంచి బయటపడుతున్నారు. కార్మికుల భద్రత కోసం ఎన్నో చట్టాలున్న ఎక్కడా సరిగా అమలు కావడం లేదు. దాంతో ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడి పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేమీ నిర్వాహకులకు వరంగా మారింది. ఎప్పుడైనా ప్రమాదాలు జరిగితే నామమాత్రం పరిహారం ఇచ్చి చేతులు దులుపేసుకుంటున్నారనే విమర్శలూ పెద్దఎత్తున విని పిస్తున్నాయి. ఇక కొన్ని పరిశ్రమల్లో ఏమాత్రం అనుభవం లేని కార్మికులతో పనులు చేయిం చుకుంటూ సొమ్ము చేసు కుంటున్నారు. దీంతో ప్రమాదాలు జరగడం, కార్మికులు మృత్యుఒడికీ చేరడం సాధారణ విషయంగా మారిపోయింది.

తమ ప్రాంతంలో సరైన ఉపాధి లేకపోవడంతో ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులు బొల్లారం పారిశ్రామిక వాడలోని వివిధ పరిశ్రమల్లో పనిచేసేందుకు వస్తున్నారు. బొల్లారంలో ముఖ్యంగా రసాయన పరిశ్రమలు, ప్లాస్టిక్, ఇంజనీరింగ్, ఐరన్, గ్రానైట్ తదితర పరిశ్రమలు ఉండడంతో వందలాది మంది ఉపాధి పొందుతున్నారు. అయితే చాలావ ట్టుకు పరిశ్రమల్లో భద్రతా చర్యలను తీసుకోవడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తున్నది. దాంతో ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణనష్టం కూడా పరిపాటే అయింది. పొట్టకూటి కోసం వచ్చిన వారు ప్రమాదాలకు బలైపోతున్నారు. పరిశ్రమల్లో తరచూ తనిఖీలు చేసి కార్మికుల భద్రత కోసం చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు ఎక్కడా కనిపించడం లేదు. దాంతో కార్మికుల కోసం కనీసం భద్రతా ప్రమాణాలను పరిశ్రమలు పాటించడం లేదు. యంత్రాల వద్ద పనిచేసే కార్మికులకు కూడా రక్షణ పరికరాలను సైతం సమకూర్చడం లేదు.మరోపక్క అనుభవం ఉన్న కార్మికులను విధుల్లో పెట్టుకుంటే ఎక్కువ వేతనాలు ఇవ్వాల్సి వస్తుందనే దురుద్దేశంతో ఏమాత్రం అనుభవ లేని కార్మికులను పనిలో పెట్టుకోవడంతో ప్రమాదాలు జరిగి మృతి చెందుతున్నారు. కార్మికులకు రక్షణ పరికరాలను ఇవ్వకపోవడం యంత్రాల పనితీరుపై అవగాహన లేకపోవడంతో.. ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కోల్పోతున్నారు. ఎంతోమంది శరీర అవయవాలు కోల్పోయి అవిటివారిగా కూడా మారుతున్నారు. కాగా ప్రమాద విషయాలను చాలావరకు సంబంధిత పరిశ్రమల యాజమాన్యాలు ఏమాత్రం బయటకు పొక్కనీయడం లేదు. బాధితులకు ఎంతోకొంత ముట్ట జెప్పి చేతులు దులెపేసుకుంటున్నారని స్థానికంగా పెద్దఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి.



(ఫైల్)

ధనార్జనే ధ్యేయంగా పరిశ్రమలు పనిచేస్తున్నాయి



బొల్లారం పారిశ్రామిక వాడలోని వివిధ పరిశ్రమల్లో భద్రత ప్రణామాలు పాటించడం లేదు. ధనార్జనే ధ్యేయంగా పరిశ్రమ యాజమాన్యాలు పనిచేస్తున్నాయి. ప్రమాదాలు జరగకుండా భద్రతా అధికారులు ఎప్పటికప్పుడు పరిశ్రమలను పర్యవేక్షించాలి.

- శివసాయి జెట్లింగ్,బొల్లారం ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు

యాజమాన్యాల నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు



పరిశ్రమల లాభాపేక్ష, ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్లే పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వలస కార్మికుల దిక్కు లేని పరిస్థితితో శవాలను ఆగమేఘాల మీద యాజమాన్యాలు తరలిస్తున్నాయి. యాజమాన్యంపై సరైన చర్యలు చేపట్టకపోవడంతోనే ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతు న్నాయి. పరిశ్రమ యాజమా న్యాలు ఇచ్చే సూట్ కేసులకు ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు అమ్ముడు పోతు న్నారు. దీనిపై సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తాం.

-కే.రాజయ్య, సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-కల్హేర్

కల్హేర్ మండలంలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన వడ్డీ రాజయ్య మనుమడు మరియు బిచ్చపు సాయిలు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మంగళవారం మృతుల ఇంటికి వెళ్లి పరామర్శించారు. రోడ్డు ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకొని మనోధైర్యాన్ని అందిం చారు. అనంతరం అదే మండలంలోని మీర్ఖాన్‌పేట గ్రామానికి చెందిన ఆవుటి అంజయ్య సోమవారం మృతి చెందగా.. వారిక ఇంటికి కూడా వెళ్లి పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి.. మనోధైర్యాన్ని కల్పించారు. ఆయనతో పాటు జెడ్పీటీసీ నరసింహారెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు అలీ, మండల పార్టీ అధ్యక్షులు రాంసింగ్, ఎంపీటీసీ సంగప్ప, గ్రామ ఉపసర్పంచ్ తనయులు రాజు, మైనార్టీ జిల్లా నాయకులు ఎండి.ఇస్మాయిల్ పటేల్, మాజీ వార్డ్ మెంబర్ నాందేవ్, గ్రామ అధ్యక్షులు కూలి బీమయ్య మాజీ వార్డు మెంబర్ ముప్పిడి సాయిలు, నాయకులు బాలయ్య, శ్రీనివాస్ గౌడ్, నరసింహ గౌడ్, సాయిలు తదితరులు, పాల్గొన్నారు.

విభిన్న మతాల ఆచార సంప్రదాయాలకు ప్రాధాన్యత



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

విభిన్న మతాల ఆచార సాంప్రదాయాలను గౌరవిస్తూ పెద్దపీట వేస్తున్నట్లు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపాల్టీలో మంగళవారం బీహార్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన 300మంది మహిళలు భక్తిశ్రద్ధలతో చేపట్టిన కలశ యాత్రలో కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కలశ యాత్ర ఊరేగింపులో కుటుంబ సభ్యులతో పాల్గొని దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ.. మినీ ఇండియా బొల్లారంలో ఆయా రాష్ట్రాల ప్రజల సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా పెద్దపీట వేస్తున్నట్టు చెప్పారు. ఉగాది నుంచి శ్రీరామనవమి వరకు బీహార్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని విధాల వలస కార్మిక కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ఆ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ:సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు చంద్రారెడ్డి ని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వి.ప్రత్యుష రెడ్డి, స్థానిక నాయకులు రాజ్ గోపాల్, దీననాథ్, శ్రీమన్నారాయణ, రాజారామ్, జె.జె సింగ్, శ్రీను, శ్రవణ్, విజయ్, నవీన్, మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు దూర్గావతి దేవి, పరంశీల, గీతాదేవి, ఆశ, సుమిత్ర, శివమణి, మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం..



నవతెలంగాణ-కొండాపూర్

మనువాదుల నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకుం దామని, దేశాన్ని కాపాడు దామని, మనువాదులను ఓడించి మానవీయ సమాజం నిర్మిద్దామని కాంగ్రెస్ మండల యూత్ ప్రెసిడెంట్ సందగళ్ళ సునీల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు అత్యంత అప్రమ త్తంగా తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని కోరా రు. సర్వజనుల హితం కోరే సెక్యులర్ పార్టీని కాంగ్రె స్‌ను గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత పదేండ్లుగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనేక ప్రజావ్యతిరేక విధానా లను అనుసరి స్తున్నదని విమర్శించారు. పెట్టుబ డిదారులకు ఊడిగం చేస్తున్నదని ఆరోపించారు. రాజ్యాంగం మూల సూత్రాలకు తిలోదాకాలు ఇస్తూ దేశ లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర స్ఫూర్తిని దెబ్బతీస్తున్నదని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలను వెంటాడుతూ ముఖ్యమంత్రిలను సైతం జైలుకు పంపుతున్నదని, ఆ కుట్రలో భాగంగానే ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను జైలుకు పంపిందన్నారు. దాన్ని బట్టి చూస్తే ప్రధాని మోడీ నియంతృత్వం పరాకాష్టకు చేరిందన్నారు. ఈ క్రమంలో దేశ ప్రజలు అంత మనువాదానికి వ్యతిరేకంగా సమిష్టి ఆలోచన చేయాల్సిన అవసరం వచ్చిందని అభిప్రాయ పడ్డారు. మొదటి నుంచి మోడీ ప్రభుత్వ విధానాలు గమనిస్తే ఒకవైపు దేశభక్తి అంటూనే దేశద్రోహం తలపెడుత ందని, నిర్భర్ అంటూనే సర్వం పెట్టుబడిదారులకు దారాదత్తం చేస్తున్నదన్నారు. ప్రభుత్వ రంగ వాటలను విక్రయి ంచడం వ్యూహాత్మక తప్పిదమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ లను శరవేగంగా అమ్మేయడం వల్ల ఆర్థిక సామాజిక సంక్షే మం తీవ్రతరం చేయడమే అవుతుందన్నారు. మోడీ గ్యారెం టీ పేరుతో బీజేపీ ఎన్నికల ప్రచారం చేస్తున్నదన్నారు. అదే మోడీ నాయకత్వంలో విద్య, వైద్యం, బ్యాంకులు, ఎల్ఐ సి, ఇన్సూరెన్స్, రోడ్లు, బస్సులు రైల్వేలు, విమానం, ఓడరే వులు ప్రైవేటు పరం చేశారన్నారు. ఇదేనా మోడీ గ్యారెంటీ అని ప్రశ్నించారు. రక్షణ రంగాన్ని ప్రయివేటుకు అప్పగిం చారని.. దేశ రక్షణకు ఏం గ్యారెంటీ ఇస్తారని, చివరకు వ్యవసాయానికి వ్యాపారులకు అమ్ముకోవాలని చూస్తూ ఉన్నవారు దేశ ప్రజల ఆకలి తీర్చడానికి ఏం గ్యారెంటీ ఇస్తారని ప్రశ్నించారు?. ఈ పరిస్థితుల్లో అన్నిటినీ గమనించి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు.

రాచన్న ఆలయంలో ఉగాది వేడుకలు

నవతెలంగాణ-కోహిర్

మండల పరిధిలోని శ్రీరాచన్నస్వామి దేవస్థానం బడంపేటలో క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శివ రుద్రప్ప, గ్రామ పెద్దలు, కర్ణాటక మహారాష్ట్ర భక్తులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.





అంబేద్కర్, పూలే చూపిన బాటలో నడుద్దాం

రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుదాం.. కేవీపీఎస్ ఆధ్వర్యంలో సామాజిక చైతన్య బైక్ ర్యాలీ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో సామాజిక చైతన్య బైక్ ర్యాలీ సీనియర్ న్యాయవాది రామారావు, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏప్రిల్ మాసం అంటేనే మహనీయులను స్మరించుకునే ఏప్రిల్ నెల అని వారు చేసిన పోరాటాలు త్యాగాలను ప్రతీ ఒక్కరు గుర్తు చేసుకోవాలన్నారు. సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే విద్య కోసం మహిళా జాతి విముక్తి కోసం పోరాడిన మహనీయుడని అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కులవివక్ష అంటరానితనంపై అసమాన తలపై పెద్ద ఎత్తున పోరాడిన మహనీయుడని వారి జయంతులు ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. రాజ్యాంగాన్ని మనువాదుల కుట్రల నుంచి రక్షించుకోవాలని ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడం కోసం పోరాటాలు నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. ఈనెల 14న సంగారెడ్డిలో అంబేద్కర్ జయంతి సందర్భంగా మహా ర్యాలీ పిఎస్ఆర్ గార్డెన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహిస్తున్నా మని, ఈ మహార్యాలీకి పెద్ద ఎత్తున, పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్, పీఎన్ఎం జిల్లా కార్యదర్శి భూషణం డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాల్‌రాజు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.రమేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు న్యాయవాది సుభాష్, మద్దూరి శివకుమార్ సహాయ కార్యదర్శులు ప్రవీణ్, దాస్ జిల్లా కమిటీ సభ్యులు దత్తు, శ్రీనివాస్, మహేష్, చంద్రశేఖర్, కృష్ణ, సాయిలు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

పాపన్నపేట మండలంలో ఘనంగా ఉగాది ఉత్సవాలు.



నవతెలంగాణ -పాపన్నపేట: పాపన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఉగాది పచ్చడి తయారుచేసి పలువురికి పంచి శుభాకాంక్షలు తెలుపుకున్నారు, మండల పరిధిలోని నార్సింగి రామతీర్థం మల్లంపేట తదితర గ్రామాల్లో బండ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.

కేంద్ర పోలీస్ బలగాల కవాతు

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నార్లాపూర్, నస్కల్ గ్రామాలలో సీఆర్పీఎఫ్ జవాన్ల చేత ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని నిజాంపేట ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని అందులో భాగంగానే సిఆర్పిఎఫ్ జవాన్ల చేత మార్చ్ ఫ్లాగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జైపాల్ రెడ్డి, కానిస్టేబుల్స్ మహేష్ ,సోహెల్ తదితరులు పాల్గొన్నారు.



కూచాద్రి వెంకటేశ్వరున్ని దర్శించుకున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

కూచాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఎమ్మెల్సీ, శేరి సుభాష్ రెడ్డి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం మండల పరిధిలోని కూచన్ పల్లి గ్రామంలోని కూచాద్రి వెంకటేశ్వర స్వామి వారికి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేంకటేశ్వరస్వామి వారి అనుగ్రహాన్ని, తీర్థప్రసాదాలను సుభాష్ రెడ్డి దంపతులకు అందజేశారు. అనంతరం వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలందరిపై చల్లని చూపు ఉండాలని, పాడి పంటలు మంచిగా పండాలని,రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వెంకటేశ్వర స్వామివారి ని ప్రార్థించినట్లు తెలిపారు.ఎమ్మెల్సీ వెంట మాజీ సర్పంచ్ దేవాగౌడ్ తదితరులు ఉన్నారు.



అచ్చంపేటలో పంచాంగ శ్రవణం

నాకుతెలంగాణ-నర్సాపూర్

మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని ఆ గ్రామానికి చెందిన కమ్మరి షణ్ముఖ చారి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం వినిపించడం జరిగింది. ఈ పంచాంగ శ్రవణ పఠనం గత 40 సంవత్సరాలుగా గ్రామస్తులకు వివరిస్తూ వస్తున్నారు. పంచాంగ శ్రవణంలో కాలం విశేషాలతోపాటు ప్రజల జ్యోతిష్యాలయం కూడా చెప్పడం జరిగిందని కమర్ షణ్ముఖ చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పంచాంగ శ్రవణం

మండల పరిధిలోని వివిధ గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని ఆయా దేవాలయాల వద్ద పండితులు పంచాంగ శ్రవణం వినిపించారు. అదేవిధంగా నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణం లోని ఆదిలక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణం చదివి వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వాహనం ఢీ కొట్టి వాచ్‌మెన్ మృతి

నవతెలంగాణ-చేగుంట

మరుగుదొడ్ల వద్ద వాచ్మెన్ గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి వాహనం ఢీ కొట్టి ఘటనలో మృతి చెందిన సంఘటన చేగుంట హైవే రోడ్డు లో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై బాలరాజ్, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం చేగుంట మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన చిక్కుడు నాగభూషణం వయసు 40 సంవత్సరాలు. హైవే పై ఉన్న మరుగుదొడ్ల వద్ద వాచ్మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడు, మంగళవారం మధ్యాహ్నం విధి నిర్వహణ సమయంలో 44వ జాతీయ రహదారి దాటుతుండగా రామాయంపేట వైపు నుండి హైదరాబాదుకు వెళుతున్న వాహనం అతివేగంగా నడుపుకుంటూ అతని ఢీ కొట్టి పక్కకు కొద్ది దూరం పల్టీకొట్టి పడిపోయింది. చిక్కుడు నాగభూషణం అక్కడికక్కడే మరణించాడు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.



పండుగ రోజు విషాదం

నవతెలంగాణ-పాపన్నపేట

పండగపూట విషాదం నెలకొంది. ఉగాది పర్వదినాన ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పాపన్నపేట పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం నార్సింగి గ్రామానికి చెందిన ఎరుకల మహేష్ (21) మామిడి కొమ్మలు తీసుకురావడానికి అతివేగంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మహేష్ ముందున్న మరో బైకును ఢీకొట్టాడు. దీంతో మహేష్ అక్కడికక్కడే మతిచెందాడు. మరో బైక్ పైన ఉన్న మల్లంపేట యువకుడు గాయాల పాలయ్యాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. పండగ పూట ఈ ఘటన జరగడంతో గ్రామంలో విషాదఛాయలు అల్లుముకున్నాయి.



గ్రామ గ్రామాన పంచాంగ శ్రవణాలు

నవతెలంగాణ-మనోహరాబాద్

ఫొటో (రంగాయిపల్లిలో నిర్వహిస్తున్న పంచాంగ శ్రవణం)09ఎంఎన్‌బి03

ఉగాది పండగను మంగళవారం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఉగాది పండగ సందర్భంగా గ్రామ గ్రామాన వేద పండితులతో దేవాలయాల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పంచాంగ శ్రవణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా ఒక్క దగ్గరికి చేరి వేదపండితులు చెప్పే పంచాంగాన్ని శ్రద్ధగా విన్నారు.



కల్వకుంట లో పంచాంగ శ్రవణం

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని హనుమాన్ మందిరంలో కల్వకుంట గ్రామంలో పంచాంగ శ్రవణాన్ని బ్రాహ్మణుల చేత చదివి వినిపించడం జరిగింది. గ్రామాల ప్రజలు వారి వారి రాశి ఫలాలను చూపించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాంగం రమణ శాస్త్రి, గ్రామస్తులు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



కులమతాలకు అతీతంగా జరుపుకునే పండుగ రంజాన్

- ఎంపిటిసి వేల్పులస్వామి ముదిరాజ్

నవతెలంగాణ-తొగుట

కులమతాలకు అతీతంగా జరుపుకునే పండుగ రంజాన్ అని ఎల్లారెడ్డి పేట ఎంపీటీసి వేల్పుల స్వామి ముదిరాజ్ అన్నారు. సోమవారం రాత్రి ఎల్లారెడ్డి పేట గ్రామంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష ను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టి కమిటీ సంఘం అధ్యక్షుడు సైపొద్దిన్, ఇస్మాయిల్, యాకు బ్, అరిఫ్ గౌసు, అక్బర్, బీఆర్యస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకట్ గౌడ్, నాయకులు భాస్కర్, ఎల్లగౌడ్, ప్రవీణ్, బాల్ రాజు తదితరుల పాల్గొన్నారు.



మత సామరస్యానికి ప్రతీక రంజాన్ : వంటేరు

నవతెలంగాణ-మనోహరాబాద్

మత సామరస్యానికి ప్రతీక పవిత్ర రంజాన్ అని ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలతో పండగను జరుపుకుంటూ కుల మతాలకు అతీతంగా ఇఫ్తార్‌విందులో పాల్గొని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకోవడం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని మాజీ ఎఫ్‌డీసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా సోమవారం రాత్రి తూప్రాన్ పట్టణంలోని జాబె మసీదులో ముస్లిం మైనారిటీ నాయకులు బురాన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వంటేరు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు రబ్బాని, మండల మైనారిటీ అధ్యక్షులు హలీం, సత్తార్‌లతో పాటు పార్టీ నాయకులు క్రిష్ణారెడ్డి, మల్లారెడ్డి, చంద్రారెడ్డిలతో పాటు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



13న బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

- మాజీ ఎఫ్‌డీసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

నవతెలంగాణ-మనోహరాబాద్

ఈ నెల 13న తూప్రాన్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం ఉంటుందని అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎఫ్‌డీసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి కోరారు. ఆయన తూప్రాన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కార్యకర్తల సమావేశం తూప్రాన్ మండలంలోని వెంకటాయిపల్లిలో దేవతా గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు ఉంటుందని అలాగే మధ్యాహ్నం 12 గంటలకు తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని దేవి గార్డెన్స్‌లో సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావ్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంటు అభ్యర్థి వెంకట్‌రాంరెడ్డి హాజరవుతారని తెలిపారు. సమయానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పీటిసి రాణి సత్యనారాయణగౌడ్, మాజీ సర్పంచ్ నర్సింహరెడ్డి, ఎంపీటీసి సంతోస్‌రెడ్డిలతో పాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



దౌల్తాబాద్ మండల అధ్యక్షున్ని సన్మానించిన నాయకులు

నవతెలంగాణ-చేగుంట

చేగుంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కోమండ్ల నారాయణరెడ్డి, మెదక్ జిల్లా సీనియర్ నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి పలువురు బి ఆర్ ఎస్ నాయకులు మంగళవారం నూతనంగా ఎన్నికైన దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రహీముద్దీన్ ను శాలువాతో సన్మానం చేశారు. అంతకుముందు పనిచేసిన మండల అధ్యక్షుడు తోటి కార్యకర్తలతో సమన్వయం లేకపోవడంతో పార్టీ కార్యకర్తలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహీముద్దీన్ గతంలో మండల కో ఆప్షన్ సభ్యులుగా, ప్రస్తుత జిల్లా కో ఆప్షన్ సభ్యులుగా కొనసాగుతున్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఎనలేని సేవలు అందిస్తూ, పార్టీ అధిష్టానం ఏ పిలుపునిచ్చినా పార్టీ అడుగుజాడల్లోనే నడుస్తున్నారు. నూతనంగా ఎన్నికైన రహీముద్దీన్ కు కంగ్రాట్యులేషన్స్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల బిఆర్ఎస్ నాయకులు పట్నం తనీషా అశోక్ రెడ్డి జెడ్పిటిసి శ్రీనివాస్, కాశ బోయిన సుదర్శన్, దౌల్తాబాద్ నాయకులు రాజేందర్, ఉమ్మడి నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



చల్మేడలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నిజాంపేట

మండలపరిధిలోని చల్మేడ గ్రామంలో గల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ఉగాది పండుగ పురస్కరించుకుని మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఒగ్గు పూజారులు మల్లన్న పట్నం, స్వామి వారి కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులు అగ్ని గుండాలలో నడిచిన అనంతరం గుడి చుట్టూ ఎడ్ల బండ్లను ఊరేగించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చప్పట ముత్యంరెడ్డి, , అక్కపల్లి రామ్ రెడ్డి, బాజా రమేష్, బాజా నాగరాజు, మామిడి గిర్మయ్యా ఆకుల రాజు, కర్ణాకర్ రెడ్డీ, స్వామి, ఆకుల ఎల్లం, చంద్రశేకర్, రాజు, నారాయణ, మల్లన్న, చైర్మన్ మల్లేశం, తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, చపేట చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బిజెపి పార్లమెంటు అభ్యర్థి రఘునందన్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి : కుమ్మరి సతీష్

నవతెలంగాణ-కౌడిపల్లి

క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయని కుమ్మరి సతీష్ అన్నారు. మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలో క్రికెట్ మ్యాచ్ ఆయన ప్రారంభించారు. వారి తండ్రిగారైన కుమ్మరి వెంకయ్య స్మారకార్థం గ్రామంలో క్రికెట్ మ్యాచ్ ద్వారా స్నేహభావాన్ని పెంచుతుందన్నారు. ఆరు టీంలు మూడు రోజులపాటు క్రికెట్ ఆడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా, మాజీ సర్పంచులు రాజేందర్, ప్రకాష్, మాజీఉప సర్పంచ్ లక్ష్మణ్ రాకేష్, అశోక్, కర్ణం బాగులు, మంగలి రాములు, సాలె రాములు, గొల్ల బాల్ లింగం, కర్రే విట్టల్, తోపాటు ఆరు టీం క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.



హనుమాన్ గుడి నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామంలో మంగళవారం హనుమాన్ గుడి నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ఎంపీపీ రేణుక వేణుగోపాల చారి,మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్, ఆలయ కమిటీ అధ్యక్షులు మాటూరి పరుశరాములు ఆధ్వర్యంలో హనుమాన్ గుడి నూతన కార్యవర్గ కమిటీని ప్రకటించారు.ఆలయ కమిటీ నూతన అధ్యక్షునిగా వర్కోలు రమేష్ బాబు, ఉపాధ్యక్షుడుగా చింతం రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పడాల తిరుపతి, కోశాధికారి తిప్పని మధు,కార్యవర్గ సభ్యులుగా కొండూరు శ్రీనివాస్, మాటూరి మల్లేశం, రంగు ప్రమోద్, రంగు చింటూ, తిప్పని శ్రీకాంత్, కారు శివ, అనంతారం నరేష్, సందబోయిన సంపత్, గుడికందుల శ్రీనివాస్, భూసాని యాదగిరి, తిప్పని సతీష్, సంపత్ కుమార్, గజ్వేల్ రాజు ఎన్నికయ్యారు.



ఘనంగా ఉగాది పండుగ వేడుకలు

నవతెలగాణ-చేర్యాల

తెలుగు సంవత్సరాది అయిన శ్రీ క్రోధి నామ సంవత్సరాన్ని మంగళవారం చేర్యాల పట్టణ కేంద్రం తోపాటు మండలంలోని గ్రామాలలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చేర్యాల పట్టణ కేంద్రం లోని వాసవి నగర్ కాలనీ మహిళలు మహా శివునికి అభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పులిగిల్ల నీరజ, పెద్ది మంజుల, ఇర్రి ఉమారాణి, బెజగం లత, త్రివేణి, కొండా లక్ష్మి, సుజాత, కావ్య అరుణ తదితరులు పాల్గొన్నారు.



నంగునూరు మండలంలో ఉగాది వేడుకలు

నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేళల్లో ప్రధాన కూడళ్లలో,గ్రామపంచాయతీల వద్ద ఉగాది పంచాంగం శ్రావణ పఠనం చేశారు.